

# మనం

చిత్తూరు | తిరుపతి

బుధవారం 30, జూలై 2025

4 పేజీలు




### తిరుమల శ్రీవారికి

## బంగారు శంఖు, చక్రాలు విరాళంగా అందజేసిన భక్తులు

తిరుమల,జూలై 29,మనం న్యూస్: తమిళనాడుకు చెందిన సుదర్శన్ ఎంటర్ ప్రైజెస్ అనే సంస్థ ప్రతినిధులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళవారం సుమారు రూ.2.40 కోట్లు విలువైన దాదాపు రెండున్నర కేజీల అరుదైన బంగారు శంఖు, చక్రాలను విరాళంగా అందజేశారు. ఈ బంగారు ఆభరణాలను ఆ సంస్థ ప్రతినిధులు తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి సి.హెచ్.వెంకయ్య చౌదరికి శంఖు, చక్రాలను అందజేశారు.







### మంత్రి కందుల దుర్గేష్‌ను సత్కరించిన సుమన్ బాబు

తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతి కి విచ్చేసి తిరుగు ప్రయాణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం, సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖల మంత్రివర్యులు కందుల దుర్గేష్ ను మంగళవారం తిరుపతి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి సుమన్ బాబు తిరుచానూరు పద్మావతి అమ్మవారి దేవస్థానం సన్నిధిలో మర్యాదపూర్వకంగా కలసి వారిని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ క్రమంలో.. జనసేన పార్టీ నేతలు సుధాకర్, సుమంత్, పవన్ కుమార్ మరియు ఏపీ టూరిజం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యాలకు అధిక ప్రాధాన్యత..



**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

చిత్తూరు : నియోజకవర్గ ప్రజలకు తగిన మౌళికవసతులు, సౌకర్యాలు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే 27వ వార్డు పరిధిలో పర్యటించారు. గంగినేని చెరువు వద్ద డీపనింగ్ చేసి, కొత్త మోటర్ బిగించిన బోరును ప్రారంభించారు. స్థానిక మహిళలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక వార్డు సచివాలయాన్ని పరిశీలించారు. సచివాలయం ద్వారా అందించే ప్రభుత్వ సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని వార్డు కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం కాజూరు చెరువును పరిశీలించారు. కాజూరు చెరువు కట్ట, చెరువు సుందరీకరణ పనులపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇందు, ఇతర నాయకులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



### అలిపిరి - జూపార్కు మార్గంలో వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపట్టండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**

అలిపిరి నుండి జూ పార్కు వెళ్ళే మార్గంలో రోడ్డు పక్కన ఎటువంటి వ్యర్థాలు వేయకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. అలిపిరి నుండి చెర్లోపల్లి వరకు వెళ్ళే మార్గాన్ని మంగళవారం నగరపాలక సంస్థ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అలిపిరి నుండి జూ పార్కు వరకు రోడ్డుకు ఇరువైపులా చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అలిపిరి నుండి జూ పార్కు వరకు భవన నిర్మాణ వ్యర్థాలు, ఆహార పదార్థాల వ్యర్థాలను వేయడం వలన కుక్కలు, వన్య ప్రాణులు వస్తున్నాయని అన్నారు. దీంతో చిరుత పులులు వంటివి రోడ్లపైకి రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. అలిపిరి నుండి రోడ్డు పక్కన ఎక్కడా వ్యర్థాలు వేయకుండా సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో ప్రత్యేకంగా సిబ్బందితో పెట్రోలింగ్ ఏర్పాటు చేసి వ్యర్థాలను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అన్నారు. రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించి, పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, డీసీపీ ఖాన్, డి.ఈ. మధుబాబు, ఏసిపి బాలాజి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.



### తిరుమల శ్రీవారికి తమ ఆస్తిని విరాళంగా అందజేసిన భక్తులు

తిరుమల,జూలై 29, మనం న్యూస్:స్వర్గీయ శ్రీ భాస్కర్ రావు స్ఫూర్తితో తమ ఇంటిని టీటీడీకి విరాళంగా ఇచ్చిన దంపతులుహైదరాబాద్ మల్కాజ్ గిరిలోని వసంతపురి కాలనీకి చెందిన టి.సునీత దేవి, టి.కనక దుర్గ ప్రసాద్ దంపతులు రూ.18.75 లక్షల విలువైన 250 చదరపు గజాల గల తమ ఇంటిని మంగళవారం శ్రీవారికి విరాళంగా అందించారు.హైదరాబాద్ కు చెందిన మాజీ ఐఆర్ఎస్ అధికారి స్వర్గీయ భాస్కర్ రావు ఇటీవల తన మరణానంతరం వీలునామా ద్వారా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారికి రూ.3 కోట్లు విలువైన ఇంటిని, రూ.66 లక్షల బ్యాంకులోని ఫిక్స్డ్ డిపాజిట్లను టీటీడీకి విరాళంగా ఇవ్వడం విదితమే.స్వర్గీయ భాస్కర్ రావు స్ఫూర్తితో టి.సునీత దేవి, టి.కనక దుర్గ ప్రసాద్ దంపతులు తమకు సంతానం లేకపోవడంతో తమ తదనంతరం తమ ఆస్తి శ్రీవారికి చెందేలా వీలునామా రాసి స్వామివారిపై అపారమైన భక్తిని చాటుకున్నారు.ఆస్తికి సంబంధించిన పత్రాలను మంగళవారం తిరుమలలోని అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి అందజేశారు.ఈ సందర్భంగా స్వామివారిపై అపారమైన భక్తితో తమ ఇంటిని విరాళంగా ఇవ్వడం ఇతర భక్తులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని దాతలను అదనపు ఈవో వెంకయ్య చౌదరి అభినందించారు.

## ఫిషింగ్ హార్బర్ ముఖ్యమంత్రి చేతుల మీద ప్రారంభిస్తాం

**మంత్రి కొల్లు రవీంద్ర**



కావలి(బోగోలు), 29: నియోజకవర్గం లోని బోగోలు మండలం జువ్వలదిన్నె వద్ద ఏర్పాటు చేసిన ఫిషింగ్ హార్బర్ ను త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర గనులు భూగర్భ రియు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం జువ్వలదిన్నె హార్బర్ ను సందర్శించి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేస్తున్నదని తెలిపారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం అన్ని వసతులతో హార్బర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హార్బర్లు సముద్ర సంపదను హైజినిగా ఎగుమతి చేసే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అదేవిధంగా హార్బర్లో ఒక చేపలు పట్టడమే కాకుండా వాల్యుయేషన్ కూడా చేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాల్యుయేషన్ ప్రక్రియలు అవసరమైన వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార భరోసా కింద వేట నిషేధి సమయం అయిన మార్చి 15 నుండి జూన్ 15 వరకు మత్స్యకారులకు భృతి కింద 20000 రూపాయలు అందజేయడం జరుగుతుంది అన్నారు. అంతేకాకుండా 50 సంవత్సరాలు పైబడిన వారికి పింఛన్ సదుపాయం కూడా ఉన్నది అన్నారు. ప్రధానమంత్రి మత్స్య సమృద్ధి యోజన పై అవగాహన కల్పించాలన్నారు.

అనంతరం శాసన మండల సభ్యులు బీద రవిచంద్ర మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టు వద్ద ఉన్న ఫిషింగ్ హార్బర్ కి ప్రత్యామ్నాయంగా జువ్వలదిన్నె వద్ద ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. 27 సంవత్సరాల కృషికి ఫలిత%శీ% లభించనున్నదని తెలిపారు. కొల్లు రవీంద్ర మామతో మొదలై కొల్లు రవీంద్ర తోటి త్వరలో ప్రారంభింప చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. కొలు రవీంద్ర సహకారం చాలా గొప్పదని కొనియాడారు. స్థానిక శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ 990 మీటర్ల పడుగున హ్యాపీ ఏర్పాటు చేయడం జరిగిందని జెట్టీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని తద్వారా చాలామందికి ఉపాధి కూడా లభించనున్నదని ఆశాభావం వ్యక్తపరిచారు. 40 శాతం సబ్సిడీ కింద ఫిషింగ్ బోట్లను అందించనున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తొలుత జువ్వలదిన్నె వద్ద కోటి 85 లక్షల 30 వేల రూపాయలతో ఆరు గ్రామాలకు కలిపి ఇంటింటికి కులాయి ద్వారా మంచినీటి సరఫరా పథకానికి మంత్రి కొల్లు రవీంద్ర, శాసనమండలి సభ్యులు బీదర్ రవిచంద్ర, స్థానిక శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం అనంతరం కావలి నియోజకవర్గ మత్స్యకారులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రూరల్ మండలం లో %మీూా% బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన "సుపరిపాలన తొలిఅడుగు" కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు జి నరసింహ యాదవ్



### మాజీ సైనికులు హరిబాబుకు శుభాకాంక్షలు

తిరుపతి జూలై 29 మనం న్యూస్ : దేశ రక్షణ కోసం దేశ సరిహద్దుల్లో ఉండి బాధ్యతలు నిర్వహించిన మాజీ సైనికులు ఎం హరిబాబు కు పుట్టినరోజు శుభాకాంక్షలు పలువురు తెలిపారు. దేశం కోసం దేశ ప్రజల కోసం మన దేశ సరిహద్దుల్లో బాధ్యతగా విధులు నిర్వహించి తన కుటుంబంకు భార్యాబిడ్డలకు బంధువులకు దూరంగా ఉంటూ దేశం కోసం సేవ చేసిన తనకు తన కుటుంబ సభ్యులు భార్య లత,( ప్రేమి ) కుమారులు జ్ఞానేశ్ ( విన్ను ), మోహిత్ ( విక్కీ ) కోడలు లావణ్య, మనముడు తినేష్ , మరియు మనం దినపత్రిక విలేకరు పాకాల కృష్ణమూర్తి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## తిరుమలలో ఘనంగా గరుడ పంచమి



తిరుమల,జూలై 29, మనం న్యూస్:గరుడపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం తిరుమలలో శ్రీమలయప్పస్వామివారు తమ ఇష్టవాహనమైన గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనసేవ ప్రారంభమైంది.శ్రీవారి వాహనాల్లోను, సేవకుల్లోను అగ్రగణ్యుడు గరుడుడు. ప్రతి ఏడాదీ గరుడ పంచమిని శుక్ల పక్షం ఐదవ రోజు ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా "గరుడ పంచమి" పూజను నూతన దంపతులు తమ వైవాహిక జీవితం ఆనందదాయకంగా వుండేందుకు, స్త్రీలు తమకు పుట్టే సంతానం గరుడునిలాగా, బలశాలిగా ఉండేందుకు చేస్తారు.గరుడ వాహనసేవలో అదనపు కార్యనిర్వహణాధికారి సి.హెచ్.వెంకయ్య చౌదరి, టీటీడీ ముఖ్య నిఘా మరియు భద్రతా అధికారి మురళీకృష్ణ, ఆలయ పేష్కార్ రామకృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.




# బెంగుళూరులో సత్తా చాటిన మదనపల్లె యూత్ కరాటే క్లబ్ విద్యార్థులు

**ప్రతిభతో పాటు పథకాలు సాధించినప్పుడే విద్యార్థులకు తగిన గుర్తింపు**





మదనపల్లి, జులై 29, మనం న్యూస్ : ప్రతిభతో పాటు పథకాలు సాధించినప్పుడే కరాటే విద్యార్థులకు తగిన గుర్తింపు వస్తుందని ఒకినోవా గోజురియో కరాటే డూ ఫెడరేషన్ వ్యవస్థాపకులు మహాగురు సోకేసార్ కే అనంతన్ పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో జరిగిన యస్.యస్.కే. గోజు-రియు కరాటే ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ - 2025 పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒకినోవా గోజురియో కరాటే డూ ఫెడరేషన్ వ్యవస్థాపకులు మహాగురు సోకేసార్ కే. అనంతన్ పాల్గొన్నారు. ఇందులో మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు పాల్గొని తమ సత్తాచాటరు. ఛాంపియన్షిప్లో 19 సంవత్సరాల బ్లాక్ బెల్ట్ మేల్ కటా విభాగంలో టి.మహేశ్వర ప్రథమ స్థానం,

18 సంవత్సరాల బ్లాక్ బెల్ట్ మేల్ కటా విభాగంలో ఎస్. మహాబల్ రహిమాన్ ప్రథమ స్థానం,

14 సంవత్సరాల బ్లాక్ బెల్ట్ బాయ్స్ కటా విభాగంలో షేక్ మహమ్మద్ ఐమన్ ప్రథమ స్థానం,

7 సంవత్సరాల బ్లాక్ బెల్ట్ బాయ్స్ కటా విభాగంలో డి.ఏ. హేమంష్ ప్రథమస్థానంలో రాణించగా,

6 సంవత్సరాల గర్ల్స్ కటా విభాగంలో ఆర్ .సాయి నిహిర ప్రథమ స్థానం,7 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో బి.సాయి విరాజ్ ద్వీతీయ స్థానం,

17 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో యస్.జైత్ర మాథుర్ ద్వీతీయ స్థానం,13 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో కె.చరణ్ తేజ ద్వీతీయ స్థానం,

,13 సంవత్సరాల గర్ల్స్ కటా విభాగంలో యస్.దీనశ్రీ ప్రథమ స్థానం, 13 సంవత్సరాల గర్ల్స్ కటా విభాగంలో బి.తేజస్విని ద్వీతీయ స్థానం,

12 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో ప్రీతం తేజ్ ప్రథమ స్థానం,13 సంవత్సరాల గర్ల్స్ కటా విభాగంలో యస్.మొహసిన ప్రథమ స్థానం,8 సంవత్సరాల బాయ్స్ కటా విభాగంలో డి.ఆర్.ఉదయ క్రిష్ణ ద్వీతీయ స్థానం,8 సంవత్సరాల గర్ల్స్ కటా విభాగంలో ధన్సిక తృతీయ స్థానం,7 సంవత్సరాల గర్ల్స్ కటా విభాగంలో వేదస్య తృతీయ స్థానం అందుకున్నరు.

విద్యార్థులకు ఒకినోవా గోజురియో కరాటే డూ ఫెడరేషన్ వ్యవస్థాపకులు మహాగురు సోకేసార్ కే.అనంతన్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు,అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కరాటి మాస్టర్ మని సాయి మాట్లాడుతూ యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కీ. శే. గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఎఆర్.సురేష్ శిక్షణ మరియు ఆశీస్సులతో మంచి ప్రతిభ చూపామని, పథకాలు సాధించామని తెలిపారు.

# మీ ఆరోపణలన్ని అవాస్తవాలే -పార్టి మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి

**చట్టం నుంచి తప్పించుకోలేరు: ఆర్ వి రమణా రెడ్డి**

**అవి మీకే చెల్లును: కొట్టే శివకుమార్**

**మీడియా సమావేశంలో కూటమి శ్రేణులు ఫైర్**



చిన్నగొట్టిగల్లు జూలై 29మనం న్యూస్:వైస్సార్సీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు అన్ని అవాస్తావాలేనని టిడిపి మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి తేల్చి చెప్పారు. మంగళవారం పార్టి మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళీ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు ప్రెస్ మీట్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంకొండ మురళి మాట్లాడుతూ టీడీపీ కార్యకర్త బాలిరెడ్డి భరత్ రెడ్డిపై దాడి చేయించింది సహదేవ రెడ్డేనని అన్నారు ,భాకరాపేటలో సాకిరి భూపాల్ మామిడి చెట్లు నరికివేశారని ఆయన ఆరోపించడంలో నిజం లేదన్నారు.ఇతరుల భూములను ఆక్రమించి చెట్లు నాటితే, రైతులే కూల్చేశారు వెల్లడించారు.మారసానివారి పల్లెలో పురుషోత్తం రెడ్డి చింతచెట్టు నరికేసారన్నారు. అది జయమ్మ భూమిలో ఉన్న చెట్టును రెవెన్యూ అనుమతులతో, కోర్టు ఉత్తర్వులు మేరకు తొలగించారన్నారు.వైసీపీ నాయకులు పురుషోత్తం రెడ్డి, అతని కుటుంబ సభ్యులపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడుతూ అతని మొబైల్, బంగారం, పనిముట్లు దోచుకెళ్లారన్నారు.దీన్ దార్లపల్లి పంచాయతీలో దొనకొండ సుబ్రమణ్యం పై దాడి చేశారని సహదేవ రెడ్డి పచ్చ మీడియాలో పిచ్చి రాతలు రాయించారన్నారు.మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దారి కోసం కొక్కింటి శంకరయ్య పై దాడి చేసింది ఎవరు?మీరు కాదా.దారి సమస్యతో పరస్పరం దాడులు చేసుకుంటుంటే అది టీడీపీకి అంటగడుతారా..?మట్లి వారిపల్లెలో 25మంది రైతు కుటుంబాలు వెళ్లే మార్గాన్ని రిటైర్డ్ లెక్చరర్ కంచె వేసి అడ్డంకులు సృష్టించారు.ఆ దారి కూడా ప్రభుత్వం భూమిలోనే ఉంది. పోలీస్ లు సమస్య పరిష్కారానికి వెళ్లితే దౌర్జన్యం చేశారని అసత్య ఆరోపణలు చేశారు. ఈ అంశాలన్నింటినీ సాక్ష్యాధారాలతో నిరూపించేందుకు మేము సిద్దంమని,మీరు సిద్దమేనా అని సవాల్ విసిరారు. సీనియర్ నాయకుడు ఆర్ వి రమణారెడ్డి మాట్లాడుతూ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సహదేవ రెడ్డి పై సిట్ అధికారులు నిఘా ఉంచారని అన్నారు. మీరు చేస్తున్న తప్పిదాలకు చట్టం నుంచి తప్పించుకునే ప్రసక్తే లేదని ఆయన తీవ్రంగా మండిపడి విమర్శలు చేశారు. క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ మాట్లాడుతూ అన్యాయాలు అక్రమాలు తో భూకబ్జాలు చేయడం మీకే చెల్లునని వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు పై విమర్శలు చేశారు.

# స్కిట్ ఇంజినీరింగ్ కళాశాలకు పూర్వ వైభవం తీసుకొస్తాం..

**బొజ్జల సుధీర్ రెడ్డి**





శ్రీకాళహస్తి జూలై 29, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర ఇంజనీరింగ్ కళాశాలను జేఎన్టీయూలో విలీనం చేసుకొని రెండో విడత కౌన్సెలింగ్లో కళాశాలలో అడ్మిషన్ల కోసం వెబ్ నమోదు ప్రక్రియ చేపట్టిన నేపథ్యంలో ఇంజనీరింగ్ కళాశాలను మంగళవారం జేఎన్టీయూ అనంతపురం వైస్ ఛాన్సర్ సుదర్శన్ రావు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కలిసి కళాశాలను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిట్ కళాశాలకు ప్రారంభానికి మూడేళ్లలో 120 కోట్ల రూపాయలు నిర్వహణ కోసం మంజూరు చేసిన విషయం తెలిసిందే. మొదటి విడత 40 కోట్ల రూపాయలతో కళాశాలలో అవసరమైన సదుపాయాలు ఫర్నిచర్ ఇతర అవసరమైన మెటీరియల్స్ కొనుగోలుకు అవకాశం కల్పించారు. ప్రస్తుతం స్కిట్ కళాశాలలో తరగతి గదులను సిద్ధం చేయడం ఫర్నిచర్ సమకూర్చడం వంటి పనులు చెరవేగంగా జరుగుతున్నాయి. ఈ పనులను జేఎన్టీయూసీ వైస్ ఛాన్సర్ సుదర్శన్ రావు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. వైస్ ఛాన్సర్ సుదర్శన్ రావు మాట్లాడుతూ స్కిట్ ప్రారంభం కావాలని జయంతిలో అందరూ కోరుకున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నారా లోకేష్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కృషితో జెఎన్టియు విలీనం ప్రక్రియ తమ ఉన్నతాధికారులతో కలిసి అన్ని అనుమతులు సాధించినట్లు వివరించారు. ఆగస్టు నాలుగో తేదీన ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభోత్సవం కావాల్సిన పది రోజులు అటు ఇటు కళాశాలను పునః ప్రారంభంచే ఏర్పాటు జరుగుతున్నట్లు తెలిపారు. కిట్ కళాశాలకు ప్రస్తుతం ఉన్న 29 మంది అధ్యాపకులతో పాటు అవసరమైన అధ్యాపకులను జేఎన్టీయూ సమకూర్చుతుందన్నారు. స్కిట్ కళాశాలలో అన్ని డిమాండ్ ఉన్న కోర్సులోనే విద్యార్థులను అనుమతిస్తున్నామని ఈసీఈ కోర్సు కు రాబోయే రోజుల్లో చాలా డిమాండ్ ఉంటుందని చైనా నుంచి సెమీ కండక్టర్ పరిశ్రమ మొత్తం ఇండియాకు తరలి రానున్న నేపథ్యంలో ఈసీకి విపరీతమైన డిమాండ్ ఉంటుందని వివరించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 10వ తేదీ లోపల కళాశాల పునః ప్రారంభించడానికి కారుకుడైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదగా ప్రారంభించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానస పుత్రిక అయిన స్కిట్ పునః ప్రారంభం కావడం శ్రీకాళహస్తి చరిత్రలో సువర్ణ అధ్యాయం. తమది స్టిక్కర్లు రంగులు వేసుకునే ప్రభుత్వం కాదని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ అభివృద్ధి చేతల్లో చూపే ప్రభుత్వం అని 13 నెలల్లోనే స్కిట్ ను పునః ప్రారంభించిన ఘనత తమదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజా నాయుడు, టిడిపి నాయకులు తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, కంటా రమేష్, కాసరం రమేష్, చెంచయ్య నాయుడు, టిడిపి నాయకులు కార్యకర్తలు దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై మానభంగం చేయాలని ప్రయత్నం.

**మహిళ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.**

**ముద్దాయికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.మూడువేల జరిమానా**

**విధిస్తూ ఏ ఎస్ జె, రాయచోటి కోర్టు తీర్పు వెలువరింపు.**



రాయచోటి జూలై 29 మనం న్యూస్:గుడ్ ట్రైల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం..అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పర్యవేక్షణలో పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు.జరిగిన విషయం.. లక్కిరెడ్డిపల్లె %ూా జతీ.అశీ.74/2011ూజ. చీశీ.254/13ఖ/ా 452,376తీ/ష 511 ఖూజ% 12.11.2011 సంవత్సరంలో కె ఎస్ ఆర్ పల్లి లక్కిరెడ్డిపల్లి మండలంలో ఒక మహిళను మానభంగం చేయడానికి ప్రయత్నించినాడని, మహిళ ఫిర్యాదు పైన అప్పటి ఎస్ఐ ఎస్వీ, నర్సింహారావు కేసు రిజిస్టర్ చేసి చార్జిషీట్ ఫైల్ చేయడం జరిగింది. పిపి, టి.జగన్ మోహన్ రెడ్డి కేసును వాదించడం జరిగింది. అన్ని కోణాల్లో విచారించి నేరం రుజువు కావడంతో అన్నమయ్య జిల్లా రాయచోటి ఏ ఎస్ జె, కోర్టు న్యాయమూర్తి. డాక్టర్ ఇ.ప్రసూన ముద్దాయి అయిన పత్తి సుధాకర్ కు మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 3 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఈ కేసులో క్రియాశీలకంగా వ్యవహరించి ముద్దాయికి శిక్ష పడడంలో కృషి చేసిన పిపి, టి.జగన్ మోహన్ రెడ్డి, అప్పటి ఎస్ఐ నరసింహారావు, లక్కిరెడ్డిపల్లి సిఐ టీ.వీ.కొండారెడ్డి, ఎస్ఐ, డి.రవీంద్రబాబు, కోర్టు కానిస్టేబుల్ (2694) చెల్లు గంగాధర్ ను , అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు అభినందించారు.మహిళలు, చిన్నపిల్లల పట్ల లైంగిక వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని, జిల్లా ఎస్పీవి.విద్యాసాగర్ పేర్కొన్నారు.

## కురబలకోట వద్ద రైలులో నుంచి పడి విద్యార్థికి తీవ్ర గాయాలు



మదనపల్లి జూలై 29 మనం న్యూస్.రైలులో నుంచి జారి పడి విద్యార్థి తీవ్రంగా గాయపడ్డ ఘటన మంగళవారం సాయంత్రం కురబలకోట మండలంలో జరిగింది. కదిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ బాష వివరాల ప్రకారం.. సత్యసాయి జిల్లా కదిరికి చెందిన సఫాన్(18) తిరుపతిలోని ఓ కార్పొరేట్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు. ఆదివారం సెలవుల్లో ఇంటికి వచ్చి తిరిగి మంగళవారం కాలేజీకి కదిరి నుంచి నరసాపూర్ రైల్లో తిరుపతికి వెళుతుండగా.. కురబలకోట ఎరబల్లి వద్ద రైలులో నుంచి ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుని కురబలకోట ఉన్నటేట్లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

## అభినయ రెడ్డికి అభినందనలు ఆరే అజయ్ కుమార్, మద్దు ఉమా యాదవ్



తిరుపతి జూలై 29 మనం న్యూస్ : వైఎస్ఆర్ సిపి నాయకులు తిరుపతి నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి బుధవారం పుట్టిన రోజు సందర్భంగా అభినయ రెడ్డికి వైయస్సార్ సిపి నాయకులు తిరుపతి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే అజయ్ కుమార్, రెండో డివిజన్ కార్పొరేటర్ మద్దు ఉమా యాదవ్ శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైయస్ ఆర్ సీపీ అధికారంలో ఉండగా తిరుపతి అభివృద్ధి మునుపెన్నడు జరగలేదని నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా విస్తారమైన బైపాస్ రోడ్లను వేశారని అటు యాత్రికులకు తిరుపతి నగర వాసులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నారని అభినయ రెడ్డి ఆధ్వర్యంలో అందరూ క్షేమంగా ఉంటారని, అవినీతిని అందరూ అభిమానంతో ఆదరిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అభినయ రెడ్డి ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నామని వైఎస్ఆర్ సిపి తిరుపతి పట్టణ అధ్యక్షులు ( టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ) ఆరే అజయ్ కుమార్, తిరుపతి రెండవ డివిజన్ కార్పొరేటర్ మద్దు ఉమా యాదవ్ లు 30వ తేదీన బుధవారం అభినయ్ రెడ్డికి పుట్టినరోజు కనుక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.

## మాతమ్మ తల్లి ఆలయానికి 30 వేల రూపాయలు సాయం అందించిన కాపిరెడ్డి నాదముని రెడ్డి



రేణిగుంట జులై 29/2025 మనం ప్రతినిధి: వెంకటాపురం,పంచాయతీ, తిమ్మాయగుంట మాదిగ పల్లి హరిజనవాడ మాతమ్మ తల్లి కొలువు సందర్భంగా , శ్రీ కాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, సతీమణి రిషిత రెడ్డి ఆదేశాల మేరకు, వెంకటాపురం పంచాయతీ,అన్నస్వామి పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు, 133 బూత్ ఇంచార్జ్ కాపిరెడ్డి గారి నాదమని రెడ్డి , 30,000 ఆర్థిక సహాయాన్ని గుడి పెద్దలకు అందజేశారు కార్యక్రమంలో ఆలయ పెద్దలు చంగలురాయలు, సుబ్బయ్య, బుజ్జమ్మ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం

**ఎం పి డి ఓ నాగరాజ్**




పూతలపట్టు జూలై 29 (మనం న్యూస్): సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ (6) ప్రకారం సంబంధించి అవగాహన కార్యక్రమం మంగళవారం మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో నాగరాజు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి సోషల్ వెల్ఫేర్ అధికారులు పంచాయతీరాజ్ అధికారి యువ పి ఆర్ డి అధికారులు ఈవోపీడీలు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ సమాచారం చట్టం ప్రకారం ప్రజలు కావలసిన సమాచారం కోసం అధికారకంగా పోస్టర్లు తీసుకొని సంబంధించిన అధికారులకు ద్వారా పెట్టుకున్న వెంటనే 15 రోజుల లోపల ప్రజల అడిగిన కోరిక మేరకు దానికి సంబంధించిన వివరాలు వారికి పోస్టల్ ద్వారా పంపడం జరుగుతుందని ఆయన అన్నారు వారి సంబంధించిన పూర్తి వివరాలను ఐడి నెంబర్ తో సహా దరఖాస్తు చేసుకున్న వారికి వారి చేపట్టిన పనులకు సంబంధించి వివరాలను వారికి రాతపూర్వకంగా అందిస్తామని తెలిపారు

## నాగ పంచమి సందర్భంగా నాగదేవతలకు పూజా కార్యక్రమం



బంగారు పాళ్యం జూలై 29. మనం న్యూస్: బంగారుపాలెం మండలం బొమ్మాయపల్లె గ్రామం శ్రీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దేవస్థానం ఆవరణలో అట్లూరి వేణు గోపాల్ కుటుంబ సభ్యులచే నిర్మించిన శ్రీ నాగదేవతలగుడిలో నాగపంచమి శుభ సందర్భంగా నాగదేవత లకు పూజలు నిర్వహించి అట్లూరి వేణు గోపాల్ కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదాన ప్రసాదాలు మంగళవారం అందచేసారు.ఈకార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు బుస్సా నాగరాజ గౌడ్, యం.శివలింగయ్య,అట్లూరి ఎల్లప్పగౌడ్, లేబాకుల మురళిగౌడ్, రాజేంద్ర నాయుడు, రాంమూర్తి నాయుడు, సుబ్బానాయుడు, శంకరయ్య, తులసి, బాబు , మేనేజర్ మొగిలప్ప, అర్చకులు మొగిలప్ప స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పరశురామేశ్వర స్వామివారి దర్శనానికి రాష్ట్ర టూరిజం శాఖ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్



ఏర్పేడు జూలై 29 మనం న్యూస్ : పరశురామేశ్వర స్వామి సేవలో, రాష్ట్ర టూరిజం శాఖ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్ గారు, స్వామివారి దర్శనానికి విచ్చేశారు వారికి ఆలయ మర్యాదలతో ఆలయ కార్య నిర్వహణ అధికారి స్వాగతం ఏర్పాటు చేసి, స్వామి వారి యొక్క దర్శనం చేయించి ,వారికి స్వామి వారి యొక్క తీర్థప్రసాదాలను అందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ మాజీచైర్మన్ బత్తలగిరి నాయుడు, ఆలయ అర్చకులు పవన్ కుమార్ శర్మ గారు ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు .

## భాకారపేటలో స్విమ్స్ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు




చిన్నగొట్టిగల్లు జూలై 29మనం న్యూస్ : టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) మంగళవారం భాకరాపేట పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయన్నారు . బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాకరాపేట వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్ రెడ్డి, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత, సిహెచ్ఓ శేషకుమారి, ఏఎన్ఎంలు రాధిక, అమరావతి, సరస్వతి, ఎంఎల్ హెచ్ పిలు, ఆశాలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కార్యాలయంలో విటమిన్ టాబ్లెట్లు పంపిణీ



బంగారు పాల్యం జూలై 29 మనం న్యూస్: బంగారుపాళ్యం ఐసిడిఎస్ కార్యాలయం లోని గ్రేడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డా.శేషాద్రి మంగళవారం విటమిన్ ఏంజిల్స్ సరఫరా చేసిన అ. విటమిన్ క్యాప్సూల్ ద్రవం అంగన్వాడీ టీచర్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం %×జణూాణ% వినూతశ్రీ గారు హాజరై పంపిణి చేయడం జరిగింది. గ్రేడ్స్ అధ్యక్షులు డా.శేషాద్రి గారు మాట్లాడుతూ 6 నెలల నుండి 5 సంవత్సరాల వరకు విటమిన్ ద్రవం వేయడం వలన పిల్లలకు కంటి చూపు, బలం, ఆరోగ్యంగా ఉంటారని తెలియ చేశారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగింది



శ్రావణమాసం మరియు నాగపంచమి సందర్భంగా చిత్తూరు ప్రజల ఇలవేల్పు శ్రీపొన్నిఅమ్మ వారి ఆలయంలో అమ్మ వారికి మహా కుంభనివేదనను సమర్పించిన తెదేపా నాయకులు మాజీ శాశన సభ్యులు సీకే.బాబు సతీమణి శ్రీమతి డా.సీకే.లావణ్య బాబు,అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించిన ఆలయ నిర్వాహకులు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు



## వాహనంతో సహా రూ.7 లక్షల విలువ గల ఎర్రచందనం స్వాధీనం

### ముగ్గురు ముద్దాయిలు అరెస్ట్

చిన్నగొట్టిగల్లు జూలై 29 మనం న్యూస్:జిల్లా అటవీ క్షేత్ర అధికారి వివేక్ ఆదేశాల మేరకు భాకారపేట ఫారెస్ట్ రేంజర్ వెంకటరమణ కు అందిన ముందస్తు సమాచారం మేరకు అప్రమత్తమైన రేంజర్,తన సిబ్బందితో దాడులు నిర్వహించగా 8ఎర్రచందనం దుంగలను, వాహనంతో పాటు ముగ్గురు ముద్దాయిలను అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.ఫారెస్ట్ రేంజర్ వెంకటరమణ తెలిపిన వివరాలు మేరకు ఇలా ఉన్నాయి.28వ తేదీ ఎర్రావారిపాలెం మండలంలో తలకోన నార్త్ బీట్ నందు కూంబింగ్ నిర్వహిస్తుండగా వాహనం లో అక్రమ రవాణా కు సిద్ధంగా ఉన్న 8ఎర్రచందనం దుంగలు తో పాటు ముగ్గురు ముద్దాలు పట్టుబడ్డారన్నారు , వీరు ఒంగోలు కు చెందిన షేక్ మునీర్ భాష,టి సుండుపల్లి మండలానికి చెందిన పాల రామ్ మోహన్,రాయచోటి కి చెందిన మాకుల జమీర్ లని తెలిపారు.పట్టుబడిన వాహనం తో సహ ఎర్రచందనం విలువ రూ.7.50లక్షలు ఉంటుందని రేంజర్ వెంకటరమణ తెలిపారు. ఈ దాడుల్లో యఫ్ ఎస్ ఓ మునిస్వామి నాయక్, యఫ్ బి ఓ లు రాజేష్ కుమార్ ప్రదీప్ చంద్,లక్ష్మి ప్రసాద్ డ్రైవర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి

### రాయలసీమ కన్వీనర్ దేరంగుల ముత్యాలు



చిన్నగొట్టిగల్లు జూలై 29 మనం న్యూస్:కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 44శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి కృషి చేసిన బహుజన ప్రజాప్రతినిధులకు ఆగస్టు 3వ తేదీ ఆదివారం అనంతరంలో జరిగే ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని రాయలసీమ రిజర్వేషన్ల పోరాట సమితి కన్వీనర్ దేరంగుల ముత్యాలు పలువురికి పిలుపునిచ్చారు. మంగళవారం చిన్నగొట్టిగల్లు స్థానిక విలేకరుల సమావేశంలో రాయలసీమ కన్వీనర్ దేరంగుల ముత్యాలు మాట్లాడుతూ 56% ఉన్న బీసీలకు చట్టసభలలో 44% రిజర్వేషన్లను అమలు చేయడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి డిక్లరేషన్ అమలు చేయడం తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు సముచిత స్థానాన్ని ఇచ్చి గౌరవించింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని అన్నారు. బడుగు బలహీన వర్గాల వారు తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తారని అన్నారు. బీసీ రిజర్వేషన్లను సాధించడానికి పోరాడిన బహుజన ప్రజాప్రతినిధులకు ఆగస్టు3వ తేదీ ఆదివారం అనంతపురం లలిత కళాపరిషత్ ప్రాంగణంలో ఘన సన్మానం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీలు ఐక్యమత్యంతో కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## కురభల ఐక్యతను చాటుకొందాం.. కన్వీనర్.. వెంకటప్ప



మనం న్యూస్ సదుం జూలై 29: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో మంగళవారం కురభ సంఘం నాయకుడు నారాయణ బాబు ఆధ్వర్యంలో కూరభల సమావేశం జరిగింది ఈకార్యక్రమానికి శ్రీభక్త కనక దాసు విగ్రహ కమిటీ కన్వీనర్ వెంకటప్ప పాల్గొని ప్రసంగిస్తూ కురభల ఐక్యతను చాటుకోవాలంన్నారు అంతేకాకుండా కలియుగ దైవం శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి ప్రియ భక్తుడు శ్రీ దాస శ్రేష్ఠ భక్త కనక దాసు విగ్రహం ఏర్పాటుకు తిరుపతి పట్టణమాలోని ఆర్టీసీ బస్టాండ్ ఉదయ్ ఇంటరనేషనల్ హొటల్ ఎదురుగా ఏర్పాటు చేయుటకు రాష్ట్ర బీసీ సంక్షేమ టెక్స్ టైల్స్ మంత్రి శ్రీమతి సవితమ్మ చొరవతో విగ్రహం ఏర్పాటు కు అన్ని సిద్ధంగా ఉన్నాయని కార్యక్రమం పార్టీలకు అంతీతంగా కురభ కులస్థులు భారీగా తరలివచి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు రెడ్డి కుమార్, వెంకటరమణ సదుం సంఘ సభ్యులు మాజీ సర్పంచ్ లు అమరానాథ్, శ్రీనివాసులు, బూరమంద సర్పంచ్ వెంకటరమణ, సభ్యులు మల్లయ్య,కుమార్, లక్ష్మి నారాయణ, కదిరప్ప, వెంకటరమణ, పురుషోత్తం, సహదేవ, సోముశేఖర్, ఈశ్వర, జయరాం తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లి, జులై 29,మనం న్యూస్: రాష్ట్రంలో ప్రజా సమస్యలు గుర్తించి, వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారంమదనపల్లి రూరల్ మండలం కొండా మరి పల్లి పంచాయతీ వికలాంగుల కాలనీలో సుపరిపాలన తొలి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి గురించి, రాష్ట్రంలో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే వివరించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఏమన్నా సమస్యలు తెలియజేస్తే, వాటిని తక్షణమే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు షషీర్, జయరాం, కృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ దొంగల ఆట కట్టిస్తాం!

### పూతలపట్టు ఎస్సై తేజస్విని



పూతలపట్టు జూలై 29 (మనం న్యూస్): ప్రతివారం పూతలపట్టు మండల కేంద్రంలో మంగళవారం జరిగే వారపు సంత నందు సెల్ఫోన్ దొంగలు అధికమవుతున్నరని ఇకపై వారి ఆటలు సాగవని ఎస్సై తేజస్విని హెచ్చరించారు పూతలపట్టులో జరుకు వారపు సంత కు వ్యాపారం కోసం పెనుమూరు పలమనేరు ఐరాల పాకాల చిత్తూరు నుంచి పలువురు వ్యాపారస్తులు మంగళవారం పూతలపట్టు సంతకు వచ్చి వ్యాపారం చేసుకుని వెళుతూ ఉంటారు దీంతో మండలంలోని నలుమూలలనుంచి ప్రజలు కూరగాయల కోసం పెద్ద సంఖ్యలో సంతలకు హాజరుతరు ఇదే అదనగా భావిస్తున్న కొంతమంది సెల్ ఫోన్ దొంగలు తెలియకుండా వారి వద్ద నుంచి వేలాది రూపాయలు విలువచేసే సెల్ఫోన్లను దొంగలించబోతున్నారని తమ దృష్టికి వచ్చిందని ఇలాంటి ఆట లు సాగవనిఆమె సెల్ఫోన్ దొంగలను హెచ్చరించారు సెల్ఫోన్ దొంగలు ప్రతివారం ఎక్కువ అవుతున్నారని ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా అందుతున్నాయని ఆమె దృష్టికి వచ్చిందని ఆమె తెలిపారు సెల్ఫోన్ దొంగలను సిఐ కృష్ణమోహన్ సహకారంతో పట్టుకుంటామని ఆమె హెచ్చరించారు

# మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో ప్రీ-ప్లేస్‌మెంట్ సెషన్స్



చంద్రగిరి: క్యాంపస్ ఎంగేజ్మెంట్ లో భాగంగా కాగ్నిజెంట్ కంపెనీ, తిరుపతిలోని మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో ప్రీ ప్లేస్మెంట్ సెషన్ నిర్వహించింది. దీని ద్వారా చివరి సంవత్సరం బి.టెక్ విద్యార్థులను విలువైన పరిశ్రమ అంతర్దృష్టులు మరియు కెరీర్ సంసిద్ధతతో సిద్ధం చేశారు. ఈ సెషన్‌కు గ్లోబల్ డెలివరీ భాగస్వామి రాఘవేంద్ర కులకర్ణి నాయకత్వం వహించారు, వారు కొత్త ఐటీ ట్రెండ్‌లు, నియామక ప్రక్రియలు మరియు సేల్స్‌ఫోర్స్, సర్వీస్‌నౌ మరియు జావా వంటి ప్లాట్‌ఫామ్‌లలో నైపుణ్యాలకు పెరుగుతున్న డిమాండ్ గురించి చర్చించారు. వృత్తిపరమైన విజయానికి నిరంతర అభ్యాసం మరియు అనుకూలత యొక్క ప్రాముఖ్యతను కులకర్ణి కూడా నొక్కి చెప్పారు. అదనంగా, సీనియర్ హెచ్ఆర్ మేనేజర్ జితేందర్ సింగ్, జెన్‌సి ప్రోగ్రామ్ ద్వారా కాగ్నిజెంట్ యొక్క 2026 ఫ్రెషర్ నియామక చొరవల అవలోకనాన్ని అందించారు. ఈ ప్రోగ్రామ్‌లో జెన్‌సి (ఎంట్రీ-లెవల్ పాత్రలు), జెన్‌సి ప్రో (ప్రత్యేక ప్లాట్‌ఫామ్‌లు) మరియు జెన్‌సి నెక్స్ట్ (పూర్తి-స్టాక్ డెవలప్‌మెంట్) ఉన్నాయి.

ప్రతిభను పెంపొందించడం మరియు పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేయడంలో కాగ్నిజెంట్ అంకితభావాన్ని నొక్కి చెప్పే ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాల విభాగంతో సెషన్ ముగిసింది.ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ్ రాంరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సారథి, కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కె. ఢిల్లీ బాబు హాజరై విద్యార్థులు కెరీర్‌లో రాణించాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు.

# అభివృద్ధి జాడే లేదు సంక్షేమ ఊసే లేదు





తంబళ్లపల్లె జూలై 29 మనం న్యూస్ : కూటమి ప్రభుత్వ పాలనలో ఎటు చూసినా అభివృద్ధి జాడే లేదు సంక్షేమ ఊసే లేకుండా పోతుందని వైయస్ఆర్సీపి జిల్లా అధికార ప్రతినిధి జై సింహ రెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని గుండ్లపల్లి,అన్నగారిపల్లె గంగిరెడ్డి పల్లె పంచాయతీలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి క్యూఆర్ కోడ్ కరపత్రాలను పంచుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వివరిస్తూ ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. జగన్ పాలనలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మారుమూల గ్రామాలకు సైతం తార రోడ్లు పల్లెల్లో సిసి రోడ్లు ప్రజల చెంతకే పాలన కోసం గ్రామ సచివాలయాలు ఆర్.బి.కెలో ఆరోగ్య కేంద్రాలు నాడు నేడు కార్యక్రమం తో పాఠశాల అభివృద్ధి పల్లెల్లో మౌలిక వసతుల కల్పన కోట్ల రూపాయల తో పూర్తి చేశారన్నారు. చంద్రబాబు పాలన ఏడాది పూర్తి అవుతున్న ఇప్పటికీ ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని విమర్శించారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేసిన తీరును సూపర్ గా ఉందని మహిళలు వ్యాఖ్యానించారు. అమ్మ ఒడి, గ్యాస్ బండలో ఏ కొందరికో మాత్రమే ఇచ్చారని కుంటి సాకుతో పలువురికి ఎగనామం పెట్టారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు పరచలేదన్నారు. ఊరురా బెల్ట్ షాపులో పెట్టి మద్యం ఇంటింటికి చేరే విధంగా చూశారే తప్ప జనార్ధన కోసమే పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి మహిళలు ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వరి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సర్పంచులు మౌలాలి, బాబు రెడ్డి,చెన్నకేశవరెడ్డి, నాయకులు రవి నాయక్, తులసి నాయక్, రాజశేఖర్ రెడ్డి శ్రీనివాసులు, పద్మనాభరెడ్డి,కిషోర్ రెడ్డి, శివారెడ్డి, చంద్రశేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోండి.. ఎంపీడీవో మోహన్ మురళి..

### ఎస్ ఆర్ పురం వైద్యాధికారులు షామామ రెహ్మాన్, చరణ్,







ఎస్ఆర్ పురం జూలై 29 మనం న్యూస్.. ఎస్ ఆర్ పురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మోహన్ మురళి మాట్లాడుతూ..డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల నియంత్రణ వ్యాధులు వ్యాప్తిని నివారించడం ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రజలకు వ్యాధుల గురించి అవగాహన కల్పించడం, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలవృతం బలోపేతం చేయడం మొదలైన లక్ష్యాలను సాధించటానికి రాబోవు వర్షాకాలం సందర్భంగా కీటక జనిత వ్యాధులైన మలేరియా ,డెంగు ,చికెన్ గున్యా ,ఫైలేరియా, మెదడు వాపు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల పై వివిధ శాఖల సమన్వయంతో ముందుకెళ్లాలని ఎంపీడీఓ మోహనమురళి తెలిపారు. నీరు నిలవ ఉండే లోతట్టు ప్రాంతాలను గుర్తించటం, పూర్వం పాజిటివ్ వచ్చిన హైరిస్క్ ప్రాంతాలను గుర్తించడం, ముందస్తు ప్రణాళిక తయారుచేసి లార్వా నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, వివిధ రకాల క్రిమి నాశనులను స్ప్రేయింగ్ చేయించుటపై, ఇంటింటి సర్వే పై ప్రత్యేక నిఘా ఉంచి, పేడదిబ్బలు, డ్రైనేజెస్, వాటర్ స్టాగ్నేషన్ లో లెవెల్ ఏరియాస్ గుర్తించి క్లియర్ చేయాలి, మరియు టైర్లు, కొబ్బరి చిప్పలు, దీర్ఘకాలంగా ఉండే ప్లాస్టిక్ కంటైనర్లు దోమల పెంపకం ప్రదేశాలను తొలగించాల్సిన బాధ్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళి, వైద్యాధికారులు షామామ రెహ్మాన్, చరణ్, పర్యవేక్షకు సిబ్బంది తిరుమలయ్య, గంగాదేవి, ఝాన్సీ, శ్రీనివాసులు రెడ్డి, శీను మండలము లోని పంచాయతీ సెక్రటరీలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం , ఎం ఎన్ హెచ్ పి లు . వివిధ సమన్వయ శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలి

### దీప వెంకట్.





పీలేరు జూలై 29 మనం న్యూస్: స్థానిక విఎస్ఎన్ సిద్ధార్థ టెక్నో స్కూల్ ఆవరణలో మంగళవారం 'ఏక్ పేడ్ మాకే నాం' కార్యక్రమం ఉ త్సా హ భ రి తం గా నిర్వహించబడింది. ముఖ్యఅతిథిగా హాజరైన స్వర్ణ భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె దీప వెంకట్‌ను ఆహ్వానించారు.ఈ సందర్భంగా దీప వెంకట్ మాట్లాడుతూ "స్వర్ణ భారత్ ట్రస్ట్‌ను 25 సంవత్సరాల క్రితం స్థాపించాము. విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో లక్షల మందికి ఉచిత సేవలందించాము. అక్షర విద్యాలయం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని పిల్లలకు ఇంగ్లీష్ మీడియం ద్వారా సిబిఎస్ఈ సిలబస్ విద్యను అందించాం. తరువాత స్కూల్ మానేసిన పిల్లల కోసం స్టేట్ బోర్డ్ సిలబస్‌తో స్వర్ణ భారత్ విద్యా మందిర్‌ను ప్రారంభించాం. చదువు మానేసిన యువతకు 3 నెలలు, 6 నెలలు, ఒక సంవత్సరం పాటు ఉచిత శిక్షణఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. ఇప్పటివరకు 1,85,000 మందికి ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపగలిగాం అని వివరించారు.

ప్రతి విద్యార్థి తల్లి పేరుతో ఒక మొక్క నాటి దానిని పెంచుకోవాలి. ఈ కార్యక్రమం ద్వారా మన మాతృభూమికి సేవ చేయడమే కాకుండా, ప్రకృతికి మన కృతజ్ఞత తెలియజేసినవారము అవుతాం అని పేర్కొన్నారు.

దీప వెంకట్ అభినవ మదర్ తెరిస్సా మాధవి

మాధవి మాట్లాడుతూ, "దీప వెంకట్ చేసిన సేవలు అమోఘం. ఆమె సేవా కార్యక్రమాలు ఎంతో మందికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి. సమాజ సేవ పట్ల ఆమె చూపిన నిబద్ధత ఆమెను అభినవ మదర్ తెరిస్సాగా నిలబెడుతుంది. విద్యా రంగంలో ఆమె చేస్తున్న కృషిఅనన్యసామాన్యమైనది అని ప్రశంసించారు.

స్వర్ణ భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు దీప వెంకట్ చేతుల మీదుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పొత్తురు శ్రీకాంత్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి రమణ, సీనియర్ బిజెపి నాయకులు చంద్రశేఖర్రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుధారాణి, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# టెండర్లు పిలిచి ఎవరైతే ఎక్కువ మొత్తానికి బిడ్ వేస్తారో వారికే భూ కేటాయింపు చేయాలి...

### లోపాయికారి ఒప్పందాన్ని ప్రజల ముందు బహిర్గతం చేయాలి

### లులూ మాల్ భూ కేటాయింపులపై మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు

### కార్పొరేట్ సూపర్ మార్కెట్ సంస్థకు ప్రభుత్వం విలువైన స్థలాలు కట్టబెట్టాల్సిన అవసరం ఏముంది...!!



మదనపల్లె, జూలై 29,మనం న్యూస్: టెండర్లు పిలిచి ఎవరైతే ఎక్కువ మొత్తానికి బిడ్ వేస్తారో వారికే భూ కేటాయింపు చేయాలి, లోపాయికారి ఒప్పందాన్ని ప్రజల ముందు బహిర్గతం చేయాలని లులూ మాల్ భూ కేటాయింపులపై మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్ చేశారు. మంగళవారం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ వైజాగ్, విజయవాడలో దుబాయ్ సంస్థ లులూ గ్రూప్ భారీ మాల్ ఏర్పాటు చేసేందుకు సిద్దమవుతోందని, తక్కువ ధరలకు కేటాయించిన భూములపై కూటమి ప్రభుత్వ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో విశాఖలో మాల్ ఏర్పాటు కోసం లులూ గ్రూప్ కు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం భారీగా భూమి కేటాయించగా ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందనే విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు విశాఖతో పాటు విజయవాడలోనూ లులూ మాల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆహ్వానించడం, లులూ గ్రూప్ కు త్వరలో విజయవాడలో భూమి కేటాయింపు జరపడం పైన విమర్శలు గుప్పించారు. లులూ మాల్ ఏర్పాటు కోసం విజయవాడ నడిబొడ్డున రూ.400 కోట్ల విలువైన స్థలం కేటాయింపు ప్రతిపాదనను తప్పుబట్టారు. ఒకవైపు కక్షసాధింపులు, మరోవైపు ప్రభుత్వ భూములను బినామీలకు కారుచౌకగా అప్పగించి, తద్వారా జేబులు నింపుకునేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

విశాఖలో వాల్తేరు హార్బర్‌పార్కు వద్ద ఆర్కే బీచ్ ఎదురుగా ఉన్న అత్యంత ఖరీదైన 13.74 ఎకరాలు 99 సంవత్సరాలకు లీజుకు ఇస్తూ ఉత్తర్వులు, మొదటి మూడు సంవత్సరాలు ఎటువంటి లీజు లేకుండా నిర్మాణం పూర్తయిన తర్వాత నుంచి లీజు వసూలు, అడుగుకు నెలకు రూ.1.50 చొప్పున, ఏడాదికి రూ.4.51 కోట్లు ప్రభుత్వానికి లులు అద్దె చెల్లిస్తుందని ప్రభుత్వం నిర్ణయించడటన్ని తప్పుపట్టారు. విజయవాడలో లులుపై ప్రభుత్వం మరింత ప్రేమ కనబరిచింది. రూ.156 కోట్ల పెట్టుబడి కోసం ఏకంగా రూ.600 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టేసింది. విజయవాడ నడిబొడ్డున పాత బస్టాండుగా పిలుచుకునే గవర్నరుపేట డిపోకు చెందిన 4.15 ఎకరాల భూమిని లులూ చేతిలో పెట్టింది. కేవలం రూ.156 కోట్ల పెట్టుబడితో 2.32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీం3 విధానంలో ఈ షాపింగ్ మాల్‌ను లులూ అభివృద్ధి చేయనుంది. ఇందుకుగాను 99 సంవత్సరాల కాల పరిమితికి లీజు విధానంలో ఈ భూమిని లులుకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిందని, అది కూడా ప్రతీ పదేళ్లకు కేవలం 10 శాతం మాత్రమే అద్దె పెంపులో ఎవరికి లాభం అని ప్రశ్నించారు. ఒక కార్పొరేట్ సంస్థకు అంత విలువైన ప్రభుత్వ స్థలాలు కట్టబెట్టాలన్న నిర్ణయంతో చంద్రబాబు ప్రభుత్వం మరో అతి పెద్ద అవినీతి పర్వానికి తెర లేపిందన్నారు. అసలు ఒక కార్పొరేట్ సూపర్ మార్కెట్ సంస్థకు ప్రభుత్వం విలువైన స్థలాలు కట్టబెట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.



## సిపిఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి: కత్తి ధర్మయ్య

బి ఎన్ కండ్రిగ జూలై 29, మనం న్యూస్, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తిరుపతి జిల్లా మహాసభలు మూడు నాలుగు ఐదు తేదీలలో సూళ్లూరుపేట పట్టణంలో జరుగుతాయని మొదటి రోజు మధ్యాహ్నం మూడు గంటలకు సులూరుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభకు బుచ్చినాడి కండ్రిగ నుండి పార్టీ లీడర్లు కార్యకర్తలు సభ్యులు సానుభూతిపరులు ప్రతి ఒక్కరు కూడా వచ్చి జిల్లా మహాసభను జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను ఈ కార్యక్రమంలో కారణమెట్ట వి ఎస్ పురం శాఖ కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు వీరాస్వామి రమణయ్య చుక్కలింగం సుబ్రహ్మణ్యం రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు

## స్కిట్ కళాశాల పున ప్రారంభం: యాంకర్..



శ్రీకాళహస్తిలో స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల పున ప్రారంభమైంది.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తో పాటు తొట్టంబేడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిడిపి సీనియర్ నేత జయచంద్ర నాయుడు ఇతర నాయకులు పాల్గొన్నారు.. వాయిస్..శ్రీకాళహస్తిలో స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల పున ప్రారంభోత్సవం ఈరోజు పండుగ వాతావరణం లో జరిగింది.. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తో పాటు, టిడిపి సీనియర్ నేత తొట్టంబేడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జయచంద్ర నాయుడు ఇతర నేతలు పాల్గొన్నారు. 1997 లో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్న సమయంలో శ్రీకాళహస్తి ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఏర్పాటయింది. అప్పటినుంచి రాష్ట్రంలోనే అత్యుత్తమ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.. 202%ూ

## మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన నిడదవోలు వాసులు
## తిరుమల శ్రీవారి సేవలో నిడదవోలు సేవకులు

**విశేష సేవలు అందిస్తున్నారని అభినందన**

**మూలవిరాట్ కు నిర్వహించే ప్రసిద్ధమైన అర్చనసేవలో**

**పాల్గొన్న అనంతరం తిరుమలలో వేణుగోపాల స్వామి ఆలయాన్ని కుటుంబసమేతంగా సందర్శించిన మంత్రి దుర్గేష్**





తిరుమల జూలై 29 మనం ప్రతినిధి :తిరుమలలో పర్యటిస్తున్నపర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను శ్రీవారి సేవ నిమిత్తం తిరుమలకు వచ్చిన నిడదవోలుకు చెందిన ఓ మహిళా బృందం కలిసింది. ఈ సందర్భంగా తిరుమలలో తోటి యాత్రికులకు నిస్వార్థంగా ఉచిత సేవను అందిస్తూ అధ్యాత్మిక భావంలో మునిగితేలుతున్న నిడదవోలుకు చెందిన మహిళా బృందాన్ని మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. ఈ సందర్భంగా వారు ఆనందం వ్యక్తం చేశారు. లక్షలాదిగా తిరుమలకు తరలివచ్చే భక్తులందరూ స్వచ్ఛంద సేవలో పాల్గొని శ్%ూ

## పారిశ్రామికాభివృద్ధి...
## యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**మాజీ ఎంపీపీ డి బిందు మాధవి**

**చెరువు కాడ ఇండ్లలో సుపరిపాలనపై టిడిపి ఇంటింట ప్రచారం.**



రామచంద్రపురం: రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి.... నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని మాజీ ఎంపీపీ డి బిందు మాధవి అన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనల మంగళవారం రాత్రి మండలంలోని అనుపల్లె గ్రామపంచాయతీ ( గోకులాపురం )చెరువు కాడ ఇండ్ల వద్ద సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ తోనే రాష్ట్రానికి భారీగా పరిశ్రమల స్థాపన జరుగుతుందన్నారు. పేదల జీవితాలలో వెలుగు కోసం బంగారు కుటుంబాలను గుర్తించి పి ఫోర్ స్కీమ్ ద్వారా మార్గదర్శకుల చేయూతతో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బండి విజయ్ కుమార్ రెడ్డి, బూత్ ఇన్చార్జిలు ఆకా దేవరాజులు. కే మధుసూదన్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు బి రమణ రెడ్డి, కే చంద్రశేఖర్ రెడ్డి, పాల్గుణ యాదవ్, కృష్ణారెడ్డి, షణ్ముగ రెడ్డి, కే శివారెడ్డి మహిళలు పాల్గొన్నారు.

## దేవరకొండలో... హిందూ దేవాలయ యువచైతన్య మహాపాదయాత్ర



చిన్నగొట్టిగల్లు జూలై 29మనం న్యూస్: హిందూ దేవాలయ యువ చైతన్య మహా పాదయాత్ర చిన్నగొట్టిగల్లు మండలం, దేవరకొండ నుండి ప్రారంభమైనది.సనాతన హైందవ ధర్మ పరిరక్షణ, దేవాలయాల, సంస్కృతాంధ్ర భాషా పరిరక్షణ కొరకు, హిందూ యువ చైతన్యం కోసం వైభవంగా ప్రారంభమైన ఈ యాత్ర ముఖ్యంగా నాలుగు అంశాలపై , స్వభాషా, మాతృభాషా పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, కుటుంబవ్యవస్తను కాపాడుకోవటం, దేవాలయ పరిరక్షణ, అంతరాలు లేని సమాజ నిర్మాణం సమాజానికి అవగాహన కల్పించటానికి చేస్తున్నారు. రాఘవులు, వి.హెచ్.పి కేంద్రకార్యకారిణీ సభ్యులు,, శ్రీ టి డి జనార్ధన్, మాజీ ఎం.ఎల్.సి, టిడిపి పోలిట్బ్యూరో సభ్యులు, శ్రీ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి భాజపా జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు, ఏపిఎస్ ఆర్టీసి జోనల్ చైర్మన్,, శ్రీ హేమాంబరధరరావు తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి మరియు గోవింద సేవ మండలి గౌరవ అధ్యక్షులు,, జె సోమనాథ్ రెడ్డి తలకోన ఆలయ ఉత్సవ కమిటి చైర్మన్ పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ సభ్యులు తనపై కక్షపూరితంగా వ్యవహరించడం ఖండిస్తున్నాను.

**జి. సత్యనారాయణ**



కడప : జూలై 29:ఆలయ కమిటీ సభ్యులు తనపై కక్షపూరితంగా వ్యవహారించడాన్ని ఖండిస్తున్నామని పోరుమామిళ్లకి చెందిన జి. సత్యనారాయణ తెలిపారు.మంగళవారం స్థానిక వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరుమామిళ్లలోని అమ్మవారిశాలఆలయ కమిటీకి గతంలో తను కార్యదర్శిగా పనిచేశానని తెలిపారు. ఇటీవల ఆ కమిటీ వారు తనపై కక్ష కట్టేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆలయంలో తానిచ్చే టెంకాయ ఇతర పూజ సామాగ్రిని స్వీకరించడం లేదని అలాగే వారు భక్తులకు ఇచ్చే తీర్థప్రసాదాలు తనకు ఇవ్వడం లేదన్నారు. అదేవిధంగా తన ఇంట్లో జరిగే శుభ కార్యక్రమాలకు కూడా కమిటీ సభ్యులు ఎవరు రావడం లేదన్నారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే, ఇది కుల కట్టుబాట్లకు సంబంధించిన అంశం అని పోలీసులు చెప్పడం దారుణం అన్నారు. వచ్చేనెల మూడవ తేదీన ఆలయ కమిటీ సమావేశం జరుగుతుందని ఈ సందర్భంగా ఏమైనా జరిగితే అందుకు పోలీసులే బాధ్యత వహించాలని అన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణ**




కడప జూలై 29 : కడప కలెక్టర్ ఆఫీసుకు కూతవేటు దూరంలో ఉన్న చింతకొమ్మదిన్నె మండల పరిధిలోని 606 లో 0.91 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని భూకబ్జాదారుల ఆక్రమించుకొని వారినిఅక్రమాలకు పాల్పడుతున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ చూపి ప్రభుత్వ భూమిని పేద ప్రజలకు, అర్హులైన జర్నలిస్టులకు పంచి పెట్టాలని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బి నారాయణ డిమాండ్ చేశారు.కబ్జాకు గురైన స్థలాన్ని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక కమిటీ ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ పేద ప్రజలకు రెండు సెంట్లు స్థలం లేక ఇబ్బందులు పడుతుంటే భూకబ్జాదారులు మాత్రం విచ్చలవిడిగా ఎక్కడ ప్రభుత్వ స్థలం కనబడితే అక్కడ కబ్జా చేసి అక్రమంగా తమది అంటూ బోర్డు లు వేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారని వారు వాపోయారు. కలెక్టర్ కార్యాలయం దగ్గర శివానందపురం దగ్గర రెవెన్యూ అధికారులు ఈ స్థలం ప్రభుత్వ స్థలమని 606 సర్వే నెంబర్ 0.91 సెంట్లు ఎవరు ఆక్రమించినా వారిపై చర్యలు తీసుకొనబడును అని బోర్డు పెట్టిన కూడా, అదే స్థలంలో భారత కవి సీతారామయ్య గారి పేరు మీద సర్వేనెంబర్ 605 బోర్డును పెట్టి ఆక్రమించడం జరిగిందని వారు తెలిపారు. కబ్జా కు గురి అయినా ప్రభుత్వ స్థలాలపై పెదవి విరిచే టిడిపి నాయకులు మరి శివానందపురం దగ్గర కబ్జాకి గురైన ప్రభుత్వ భూమిపై ఎందుకు మాట్లాడటం లేదని, ఈ కబ్జా వారికి కనిపించలేదా అని వారు ప్రశ్నించారు. టిడిపి నాయకులకు ప్రభుత్వ స్థలాలను పేద ప్రజలకు పంచి పెట్టాలని చిత్తశుద్ధి ఉంటే వెంటనే కబ్జా కు ప్రయత్నించిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అర్హులైన పేద ప్రజలకు మరియు జర్నలిస్టులకు స్థలాన్ని పంచే విధంగా చేయాలని లేకపోతే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

## ఎస్ ఆర్ ఐ టి లో వర్క్ షాప్






ప్రొద్దుటూరు, జులై 29: సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బీటెక్ ఈఈఈ విద్యార్థులకు ఇన్నోవేటివ్ స్మార్ట్ ఎలక్ట్రిక్ వెహికల్స్ విత్ మ్యాట్ లాబ్ సొల్యూషన్స్ అనే అంశంపై రిసోర్స్ పర్సన్స్ శ్రీ అరుణ్ ప్రవీణ్ రాజ్( సీనియర్ ప్రాజెక్ట్ ఇంజనీర్ పాన్ టెక్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్) మరియు కిరణ్ బాబు ప్రాజెక్ట్ ఇంజనీర్ గార్లచే ఐదు రోజుల వర్క్ షాప్ ప్రారంభించబడినదని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి గారు తెలిపారు. వర్క్ షాప్ లో భాగంగా రిసోర్స్ పర్సన్స్ భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వెహికల్ డిజైన్ సిమ్యులేషన్ గురించి వివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్ రెడ్డి కోఆర్డినేటర్ మనోజ్ అధ్యాపకులు పాల్గొన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి లు మాట్లాడుతూ వర్క్ షాప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రొద్దుటూరు, జులై 29,: ఈ నెల 30 అనగా బుధవారం మునిసిపల్ ఆఫీస్ లోని కౌన్సిల్ హాల్ నందు అత్యవసర సమావేశం జరుగుతుందని మునిసిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అజెండా లోని అంశాలపై ప్రధానంగా చర్చ జరుగుతుందని వివరించారు. కావున కౌన్సిలర్లు, అధికారులు, కో ఆప్షన్ మెంబర్లు పాల్గొనాలని సూచించారు.

## ఆర్టీసీ డ్రైవర్ విధులకు ఆటంక పరిచిన సిబ్బందిని తొలగించాలి: యంపీజే

ప్రొద్దుటూరు, జులై 29, : ఆర్టీసీ డ్రైవర్ విధులకు ఆటంక పరిచిన సిబ్బందిని తొలగించాలని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ డ్యూటీ నిమిత్తం శ్రీశైలంకు వెళ్లే క్రమంలో ఎప్పుడూ లేని విధంగా ఆలయ గేట్ సెక్యూరిటీ సిబ్బంది టోపి తీస్తే నే అనుమతి ఇస్తామని చెప్పడం జరిగింది. అందుకు అతను వ్యతిరేకించడంతో బండి ఆపాలని కానిస్టేబుల్ తెలిపారన్నారు. ఈ వీడియో వైరల్ కావడంతో ఈ విషయం గురించి డిపో మేనేజర్ తో మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (యంపీజే) తరపున ఫోన్లో మాట్లాడటం జరిగిందని, ఆయన మరియు ఆర్టీసీ అధికారులు కూడా సీరియస్ గా ఈ విషయం గురించి ఆలయ ఈవోతో మాట్లాడి రెండు రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారన్నారు. మొత్తం అక్కడి సెక్యూరిటీలోని ఒక వ్యక్తి కావాలనే గందరగోళం చేస్తున్నాడని తెలిసిందన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని మతసామరస్యాన్ని ఆంధ్రప్రదేశ్ లో కాపాడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మరియు ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావతం కాకుండా అతని పై చర్యలు తీసుకొని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## 31న గురుకుల పాఠశాలలో 5వ తరగతి మిగిలిన సీట్ల కొరకు లాటరీ డ్రా

ప్రొద్దుటూరు, జులై 29, : కడప మరియు అన్నమయ్య జిల్లాలలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025 ౼ 26 విద్యాసంవత్సరానికి సంబంధించి 5వ తరగతి లో మిగిలిన సీట్లను లాటరీ పద్ధతిలో నింపుతున్నట్లు జిల్లా సమన్వయాదికారి ఎ. ఉదయశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ లాటరీ డ్రా కార్యక్రమం కడప జిల్లాలోని అంబేద్కర్ గురుకులాల కొరకు జులై 31న కమలాపురం లోని స్థానిక డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవలెనని, మధ్యాహ్నం 2 గంటల నుండి లాటరి ద్వారా సీట్లు కేటాయించబడునని వివరించారు. అదేవిదంగా అన్నమయ్య జిల్లాల కొరకు ఆగష్టు 1 తేదీన రాయచోటిలోని స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మధ్యాహ్నం 2.00 గంటల నుండి లాటరి ద్వార సీట్లు కేటాయించబడునని వివరించారు. మరిన్ని వివరాల కొరకు కడప %ఒ% అన్నమయ్య జిల్లాలలోని స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలను సంప్రదించాలని సూచించారు. ప్రవేశ పరీక్ష రాయనివారు కూడా అర్హులని తెలిపారు.

## నామినేటెడ్పదవులను వెంటనే భర్తీ చేయాలి: మంత్రిని కోరిన చిన్నా రాయల్



పుంగనూరు జూలై 29 మనం న్యూస్: తిరుపతి కి వీచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ %ఒ% స్పోర్ట్స్ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్త కళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, జనసేన పార్టీ పిఎసి సభ్యులు,ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు, డా.పసుపులేటి హరి ప్రసాద్తో పాటు పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్నా రాయల్ మర్యాద పూర్వకంగా కలసి జిల్లాలోని తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గం ఇన్చార్జిలు సాయినాథ్, బెజవాడ దినేష్,తిరుపతి సిటీ వైస్ ప్రెసిడెంట్ పార్థు కలిసి జనసేన కోటాకి సంబంధించిన నామినేటెడ్ పదవులు అయిన మార్కెట్ యార్డ్, పిఏసిఎస్ దేవాదాయ శాఖ, అగ్రికల్చర్ విభాగాల్లోని నామినేటెడ్ పదవులు పదవులు భర్తీ చేయాలని కోరారు.

## ఏపీలో శాంతి భద్రతలపై వైయస్సార్సీపీ ఎంపీ గురుమూర్తి ఆందోళన

**లోక్ సభలో రూల్ 377 ద్వారా కేంద్రం దృష్టికి మిధున్ రెడ్డి అక్రమ అరెస్టు అంశం**



తిరుపతి జూలై 29 మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్లో క్షీణించిన శాంతి భద్రతల అంశాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి మంగళవారం మేటర్ అండర్ రూల్ 377 ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్లో శాంతి భద్రతలు క్షీణించాయని, పరిస్థితి విషమంగా మారిందని, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రమాదకరమైన దాడి జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా ఈ సమావేశాలలో తనతో పాటు ఉండాల్సిన తన సహచరుడు, రాజంపేట ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పి.వి.మిథున్ రెడ్డిని అక్రమ కేసులో అరెస్టు చేయడం గురించి ప్రస్తావించారు. ఇదొక్క సంఘటనే కాదని, ఇవన్నీ కుట్రల శ్రేణిలో భాగమని సభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడం, ప్రభుత్వంపై విమర్శలు చేసిన వారిని బెదిరించడం, పోలీసు యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం, ఇవన్నీ రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా జరుగుతున్న చర్యలుగా భావించాలని ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరచడం మాత్రమే కాకుండా, న్యాయం, సమానత్వం, ప్రాతినిధ్య పరంగా పాలన అనే సూత్రాల ఉల్లంఘన అని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యలన కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, రాజ్యాంగం అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. తిరుపతి ఎంపీ కోరారు.

## శ్రీ పద్మావతి అమ్మవారి వరలక్ష్మీ వ్రతంకి చెన్నై శ్రీనివాస రామానుజ దాసు భజన బృందం 4 గొడుగులు వితరణ



తిరుచానూరు, జూలై 29 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వరలక్ష్మి వ్రతం కి శ్రీమాన్ అల్లూరి వెంకటాద్రి స్వామి శ్రీ శ్రీనివాస భక్త భజన బృందం ఎమ్మార్ నగర్, చెన్నైశ్రీనివాస రామానుజ దాసు ఆలయ ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్ కి అందజేశారు. వారికి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు సుబ్బారాయుడు, చలపతి, సుభాస్కర నాయుడు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అక్రమ లేఔట్లు ప్లాట్లనుక్రమబద్ధి కరించుకొనుటకు ఎల్ ఆర్ ఎస్ స్కీమ్ సద్వినియోగం చేసుకోండి

**మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**



కుప్పం జూలై 29 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి మంగళవారం 29 వతేది ఉదయం 11.00 గంటలకి కమీషనర్ ఛాంబర్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ పథకాన్ని %+.ూ. వీం. చీశీ. 134(పొూడఖణ% విభాగం), 26.07.2025 తేదీతో విడుదల చేయబడిన మార్గదర్శకాలపై ఎల్ టి పి%శ్రీఖఎశీట్ ణవజవశ్రీ శీజూవతీం% తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ %+.ూ%. ద్వారా అక్రమ లే-అవుట్ యందలి ప్లాటును క్రమబద్ధీకరించుకొనుటకు ఎల్ ఆర్ ఎస్ స్కీము ప్రవేశ పెట్టిఉన్నారు.దరఖాస్తు అర్హతలు30-06-2025 లోపు రిజిస్ట్రేషన్ పొందినటువంటి ప్లాటు.ఎల్ ఆర్ ఎస్ స్కీమ్ ప్రారంభం తేది 26-07-2025 నుండి 90 రోజులలో ప్లాటుయజమానుదారులు ఆన్లైన్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకొనవలెను కావున కుప్పం ప్రజలుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు

## కుప్పం లోఎయిర్పోర్ట్ కు అనుకూలంగా రైతులు స్వచ్ఛందంగా ముందుకు

**ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్,,సురేష్ బాబు**



రామకుప్పం జూలై 29 మనం న్యూస్:కుప్పం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా , రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని నమ్మి, ఆయనపై గౌరవంతో కుప్పం అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి రైతుకు ధన్యవాదాలు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కుప్పం ఎయిర్పోర్ట్ కు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూములు ఇచ్చిన 74 మంది రైతులకు గాను 11 కోట్ల 26 లక్షల 61 వేల 466 రూపాయలు ప్రభుత్వం నుంచి వచ్చిన చెక్కులను సోమవారం అందజేయడం జరిగింది. కుప్పం నియోజకవర్గ అభవృద్ధిలో రైతులు భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉంది. రైతులకు ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ %ూ%కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మరియు కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం మరియు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి డా. సురేష్ బాబు మరియు కుప్పం ఆర్ డి ఓ మరియు రామకుప్పం మండల పార్టీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జిలు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కి సంబంధించి రాధాకృష్ణమూర్తికి నివాళులు అర్పించిన కార్యక్రమం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్



కుప్పం జూలై 29 మనంన్యూస్: కుప్పం మున్సిపాలిటీ పరమసముద్రం లో ప్రతాప్ స్వామి తనయుడు పిఎస్ రాధాకృష్ణమూర్తి స్వర్గస్తులైనారు.వారి మరణం చాలా బాధాకరం వారి పార్థివ దేహానికి నివాళులర్పించి సంతాపం తెలియజేసి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపిన కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పి ఎస్ మునిరత్నం , ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ , మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యేంద్ర శేఖర్ , మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్ మరియూ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పట్టు రైతుల ఉత్తమ ఫలితాలు సాధించేందుకు

### మైసూర్ ప్రాంతంలో పండిస్తున్న పట్టు విధానం పై అవగాహన కార్యక్రమం

### పట్టు రైతుల విజ్ఞాన యాత్రబస్సు కు పచ్చ జెండా ఊపి ప్రారంభించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ , ఎమ్మెల్సీ, ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్




కుప్పం జూలై 29 మనంన్యూస్ కుప్పం నియోజకవర్గం పట్టు రైతులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో కర్ణాటక రాష్ట్రం మైసూరు ప్రాంతంలో పండిస్తున్న పట్టు విధానంపై అవగాహన పొందేందుకు మంగళవారం కుప్పం పట్టు రైతుల విజ్ఞాన యాత్ర బస్సును పచ్చ జెండా ఊపి ప్రారంభించిన ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం,ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యేంద్ర శేఖర్, మాజీ ఎంపీపీ వెంకటేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 1, 2వ తేదీల్లో వెంగమాంబ 208వ వర్ధంతి ఉత్సవాలు

తిరుమల , జూలై 29,మనం న్యూస్:శ్రీ వేంకటేశ్వరస్వామికి అపర భక్తురాలైన భక్త కవయిత్రి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 208వ వర్ధంతి ఉత్సవాలు ఆగస్టు 1, 2వ తేదీల్లో తిరుమల, తిరుపతి, తరిగొండలో ఘనంగా జరుగనున్నాయి.

తిరుపతిలో తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో ఆగస్టు 1వ తేదీన ఉదయం 9 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో భక్తి సంగీత కార్యక్రమాలు, ఉదయం 10 గంటలకు తరిగొండ వెంగమాంబ సాహిత్యంపై సదస్సు నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆగస్టు 2వ తేదీ ఉదయం 9 గంటలకు ఎం.ఆర్.పల్లి సర్కిల్ వద్ద ఉన్న తరిగొండ వెంగమాంబ విగ్రహానికి టీటీడీ అధికారులు పుష్పాంజలి ఘటిస్తారు. అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 10.30 గంటలకు సంగీత కచేరి, ఉదయం 11.30 గంటలకు హరికథ, సాయంత్రం 6 గంటలకు ప్రముఖ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

తిరుమలలో: ఆగస్టు 2వ తేదీ ఉదయం 9 గంటలకు తిరుమలలోని తరిగొండ వెంగమాంబ బృందావనంలో టీటీడీ ఉన్నతాధికారులు పుష్పాంజలి సమర్పించనున్నారు.

తరిగొండలో...వెంగమాంబ జన్మస్థలమైన తరిగొండలో కొలువైన శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి ఆలయంలో ఆగస్టు 2వ తేదీ సాయంత్రం 5 గంటలకు శ్రీలక్ష్మీనృసింహస్వామి వారికి కల్యాణోత్సవం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు..

## కనకదాసు విగ్రహ ప్రతిష్ట ను జయప్రదం చేయండి.

### కనకదాసు మండల కన్వీనర్ వినాయకం లక్ష్మన్న

కలికిరి జూలై 29 మనం న్యూస్ :తిరుపతి లో నూతనంగా నిర్మించిన కనకదాసు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ను జయప్రదం చేయాలని కనకదాసు మండల కన్వీనర్ మరియు బీసీ సంఘం మండల అధ్యక్షులు వినాయక లక్ష్మన్న పిలుపునిచ్చారు. కలికిరి ఆర్.అండ్.బీ గెస్ట్ హౌస్ లో మంగళవారం కనకదాసు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కనకదాసు తిరుపతి కన్వీనర్ ఎం. వెంకటప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలో నూతనంగా నిర్మించిన కనకదాసు విగ్రహ ప్రతిష్ట ఆవిష్కరణ కార్యక్రమం త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల కురబ కులస్థులు మరియు నాయకులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. విగ్రహ ప్రతిష్ట పై కమిటీ సలహాలు సూచనల మేరకు కార్యక్రమం తేదీని త్వరలో ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కనకదాసు విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులు ఎం. రెడ్డెప్ప, సీ.మల్లయ్య,కలికిరి మండల కనకదాసు కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ జనార్ధన్ గౌడ్, గోవర్ధన్, రంగనాథపురం వెంకటరమణ, మురళీ, చెరువుముందరపల్లి బాబు, వెంకటరమణ, పసలవాండ్లపల్లి శంకర తదితరులు పాల్గొన్నారు.

## కలికిరి సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి బదిలీ



కలికిరి జూలై 29 మనం న్యూస్ :కలికిరి పోలీస్ ఇన్స్పెక్టర్ కే. రెడ్డి శేఖర్ రెడ్డి బదిలీ అయ్యారు. ఆయనను కర్నూలు డీఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయలసిందిగా సోమవారం ఉత్తర్వులు అందాయి. గత సంవత్సరం ఆగస్టు 11 తేదీ న కలికిరి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ కు మొదటి సీఐ గా బాధ్యతలు చేపట్టారు. పీలేరు సీఐ యుగంధర్ కు కలికిరి సీఐ గా తాత్కాలిక బాధ్యత లు అప్పగించారు.

## స్వర్ణ భారత్ ట్రస్ట్ వ్యవస్థాపకరాలు దీప వెంకట్ ను మర్యాదపూర్వకంగా

### కలిసిన టిడిపి నాయకులు ఆనంద స్వామి.



పీలేరు జులై 29 మనం న్యూస్: స్వర్ణభారత ట్రస్ట్ వ్యవస్థాపకురాలు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె దీప వెంకట్ ను పీలేరుకు చెందిన తెలుగుదేశం నాయకులు పురేహితులు ఆనంద స్వామి మంగళవారం సాయంత్రం కడప జాతీయ రహదారి మారుతి సుజుకి కార్ల షోరూం సమీపంలో మర్యాదపూర్వకంగా కలిసి తొలిసారి పీలేరుకి వచ్చినందుకు స్వాగతం పలికే యోగ క్షేమాలు కనుక్కున్నారు. స్వర్ణ భారతి ట్రస్ట్ కార్యక్రమాలు ప్రజలందరూ మెచ్చే నచ్చే విధంగా ఉన్నాయని ప్రశంసించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లి, జులై 29,మనం న్యూస్ : మదనపల్లి రూరల్ మండలం కొండా మారిపల్లి పంచాయతీలో వికలాంగులు కాలనీలో షేక్ ఇర్ఫాన్ కు రూ.165000లు, మరియు భూదేవిలకు 35వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను షాజహాన్ బాషా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తక్షణమే ఆదుకునే విధంగా సీఎం సహాయనిది కింద ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్ల రూపాయలు అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు సీఎం సహాయనిధి కింద ఆదుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జయరాం, కృష్ణ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## అక్కతమ్ముడు అన్నా చెల్లెలు క్షేమంనాగ దోష నివారణ కొరకు నాగ గరుడ పంచమి.





పీలేరు జూలై 29 మనం న్యూస్: నాగ గరుడ పంచమి సందర్భంగానాగదేవతలకు పూజలు వ్రతాలు నోములు.దోష నివారణలకు అన్నా చెల్లెలు అక్క తమ్ముడు క్షేమసంతోషాల కోసం నాగదేవతలకు ప్రత్యేక ప్రార్థనలు.కోరిన కోర్కెలు తీర్చమని నాగదేవతలను ప్రసన్నం.రావి వేపవృక్షాలకు ప్రత్యేక పూజలుతో రక్షాబంధనలు.పీలేరు నడిబొడ్డున అయ్యప్ప నాయన చెరువు గంగమ్మ చెంత నిర్మించిన శ్రీ అభీష్ట వరసిద్ధి మహాగణపతి దేవస్థానం ఆవరణంలో శ్రీ నాగదేవతలను ప్రతిష్టించారు. మంగళవారం నాగ గరుడ పంచమి పురస్కరించుకొని మహిళా ముత్తైదువులుశ్రీ అయ్యప్ప, మహాగణపతి శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలోపూజలు చేసి శ్రీ నాగ దేవతల విగ్రహాలుకు విశేషపూజలుఅభిషేకాలు ప్రత్యేక పాలాభిషేకం పుష్పాభిషేకం పలాభిషేకం జలాభిషేకం అనంతరం మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళ భక్తులు మాట్లాడుతూ నాగ గరుడ పంచమంటే కుటుంబంలో అన్నా తమ్ముడు అక్క చెల్లెలు సంతోషంగా ఉండాలని దోషాలు పోవాలని నాగదేవతల దగ్గర పూజలు వ్రతాలు నోములు నోచుకుని పంతులు నాగ పంచమి కథ చదివి వినిపించారని అక్షంతలు వేసి ఆశీర్వాదాలు తీసుకుంటామని జ్ఞానం బుద్ధి వైరాగ్యాలు ప్రసాదించాలని లోకమంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నామని అన్నారు. నాగదేవతలు అమ్మవారికి ఇష్టమైన పదార్థాలన్నీ సమర్పించి వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటామని అన్నారు.

## ఆటో మ్యుటేషన్ తో ఆస్తి మార్పు సులభతరం.

### బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా ఉన్నాం. కమిషనర్ ఎన్.మౌర్య



రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆటో మ్యుటేషన్ తో ఆస్తి మార్పు సులభతరం అవుతోందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. మంగళవారం కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరంలో ఏదైనా ఆస్తులు కొనుగోలు చేసిన తరువాత వారి పేర్లపై మార్చుకునేందుకు ఆఫీసు ల చుట్టూ తిరిగే పని లేకుండా ప్రభుత్వం నూతన విధానం తీసుకు వచ్చినదని అన్నారు. ఈ విధానం వలన స్థలం రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత ఆస్తి వివరాలు, పన్నుల నమోదు ఆస్తి పన్నుల్లో ఆటోమేటిక్ గా మారుతాయని అన్నారు. ఈ విధానాన్ని ఆగస్టు 1 వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో మ్యుటేషన్ చేసేందుకు సమయం పడుతుందని ఈ విధానం ద్వారా త్వరగా పూర్తి అవుతుందని అన్నారు. తప్పు రికార్డులు లేకుండా సక్రమంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమం అయిన %జూ%4 పథకాన్ని విజయవంతంగా నిర్వహించనున్నామని అన్నారు. బంగారు కుటుంబాల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని అన్నారు..మార్గదర్శకులు కూడా ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళుతున్నామని అన్నారు.

## విశేష పూజలు అందుకుంటున్న నాగదేవతలు.



పీలేరు జూలై 29 మనం న్యూస్: పీలేరు వివేక నగర్ శ్రీ అభీష్ట వరసిద్ధి మహాగణపతి ఆలయంలో మంగళవారం నాగ పంచమి సందర్భంగా వాసవి రవికుమార్ కుటుంబ సభ్యులతో నాగదేవతలుకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన అనంతరం మనం న్యూస్ తో మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం మా కుటుంబం ఆధ్వర్యంలో నాగదేవతల విగ్రహ ప్రతిష్టాపన జరిగిందని రావి వేప మొక్కలను నాటామని ఇప్పుడు ఆ మొక్కలు మహావృక్షాలై నాగదేవతలు ప్రసిద్ధి చెందారని. శివ పార్వతి పుత్రులైన అయ్యప్ప సుబ్రహ్మణ్యం మహాగణపతి స్వామివార్లు ఒకే చోట కొలువై ఉండడం భక్తులకుఆనందదాయమైన విషయము ఇదే ఆలయంలో సంకట చతుర్దశి కృత్తిక అయ్యప్ప మాల వినాయక చవితి వరలక్ష్మీ వ్రతం పండగల నిర్వహిస్తుంటామని రోజు రోజుకి భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు వ్రతాలు నిర్వహిస్తుంటారని త్వరలోనే రావి వేపవృక్షాలకు కళ్యాణం జరిపించి తలపెట్టమని నాగదేవతలు అమ్మవారు వల్ల మా కుటుంబం అభివృద్ధి చెంది ఆశీస్సులు ఆశీర్వాదాలు లభించాయని నాగ పంచమి గరుడ పంచమి నాగల చవితి పండగలను నాగదేవతల విగ్రహాలు ప్రత్యేక పూజలు వ్రతాలు నోములు ఆచరిస్తుంటారని రవికుమార్ తెలిపారు.

## మిథున్ రెడ్డి క్షేమం కోరుతూ వైకాపా ఆధ్వర్యంలో విశేష పూజలు



చౌడేపల్లి జూలై 29 మనం న్యూస్: లిక్కర్ కేసులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని ఆయన క్షేమం కోరుతూ వైకాపా ఆధ్వర్యంలో స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం నందు విశేష పూజలు నిర్వహించారు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని వాటిని ప్రశ్నిస్తారనే ఉద్దేశంతోనే వైకాపా నేతలను అక్రమంగా అరెస్టులు చేసి జైల్లో పెడుతున్నారని విమర్శించారు మిథున్ రెడ్డి వెంటనే విడుదల కావాలని పూజలు చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి జిల్లా నాయకుడు హరీష్ రాయల్ సర్పంచ్ శ్రీరాం భరత్ వరుణ్ జిల్లా గ్రీవెన్స్ కార్యనిర్వహణ కార్యదర్శి పవన్ రాయల్ మండల కార్యదర్శి టి నాగరాజా బోయకొండ మాజీ చైర్మన్ మిదింటి శంకర్ నారాయణ జంగాలపల్లి రమణ సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రవిచంద్ర రెడ్డి సర్పంచ్ మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ అమర్నాథ్ విజయ్ కుమార్ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## వైష్ణవి దేవి ఆలయంలో నాగ పంచమి పూజలు



చౌడేపల్లి జూలై 29 మనం న్యూస్: స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయం నాగ పంచమి సందర్భంగా వైష్ణవి దేవి అభయాంజనేయ స్వామి నాగభైరవ స్వాములకు ఉదయమే పంచామృత అభిషేకాలు అనంతరం విశేషంగా కుజదోష పరిహారాలు జరిగాయి ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారిని రంగురంగు పూలతో అలంకరించారు చౌడేపల్లి పుంగనూరు పలమనేరు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈరోజు ఉభయదారులుగా పలమనేరు మండలం ఏడూరు గ్రామానికి చెందిన వెంకట రమణారెడ్డి సుభద్రలు వ్యవహరించారు

## అంతర్రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగలు అరెస్ట్ 18 వాహనాలు స్వాధీనం







కుప్పంజూలై 29 మనం న్యూస్: చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంత చందోల్ ఆదేశాల మేరకు కుప్పం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పార్థసారథి గారి పర్యవేక్షణలో కుప్పం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్, కుప్పం అర్బన్ సీఐ శంకరయ్య నేతృత్వంలో గుడిపల్లి ,రాళ్ళ భూదు గురు,రామకుప్పం పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులు,నరేశ్, వెంకట మోహన్ మరియు సిబ్బంది కర్ణాటక ఆంధ్ర తమిళనాడు రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో తరచూ జరుగుతున్న మోటార్ సైకిల్ దొంగతనాలపై ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి అన్ని కోణాలలో దర్యాప్తు చేపట్టడం జరిగింది. ద్విచక్ర వాహనాల దొంగల ముఠాను కుప్పం పోలీసులు చాకచక్యంగా పట్టుకుని వారి వద్ద నుండి 18 వాహనాలను సీజ్ చేసి ఆరు మందిని అరెస్ట్ చేశారు. గుడిపల్లె పోలీస్ స్టేషన్లో కుప్పం డి.ఎస్.పి పార్థసారథి, కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, అర్బన్ సీఐ శంకరయ్య లు మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఇటీవలి కాలంలో ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలపై ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని తెలిపారు. పిఈఎస్ మెడికల్ కళాశాల వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అరుణ్ కుమార్, హరి, మోహన్, మణిగండన్, ముకేష్, దినేష్ లను పట్టుకుని విచారించామని తెలిపారు. కదిరిగోపనపల్లి వద్ద దాచి ఉంచిన 18 ద్విచక్రవాహనాలను సీజ్ చేశామని పేర్కొన్నారు. వాహనదారులు అప్రమత్తంగా ఉండి తమ తమ వాహనాలకు సంబంధించి లాక్ లను సరిచూసుకోవాలని డిఎస్పీ పార్థసారథి తెలిపారు

## మునిసిపాలిటిలో బలిజ కమ్యూనిటీ భవనం, కాంపౌండ్ వాల్ భూమి పూజ కార్యక్రమం జయప్రదం చేయండి

### శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గోపినాథ్



కుప్పం జూలై 29 మనంన్యూస్: కుప్ప మున్సిపాలిటీకి సంబంధించిఎన్నో సంవత్సరాల బలిజ కులస్తుల కల నిజమవుతున్నదిఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో కుప్పం సమన్వయ కమిటీ ఛైర్మన్ శ్రీకాంత్ మరియు కుప్పం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీస్.మునిరత్నం కడ.పిడి.వికాస్ మర్మాత్ కుప్పం నియోజకవర్గ విస్తరణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్ గారి చొరవతో మున్సిపాలిటి పలార్లపల్లి దగ్గర కాపు బలిజ కమ్యూనిటీ భూమి రెండు ఎకరాల 46 సెంట్లు భూమికి గురువారం 31 వతేది ఉదయం 9 గంటలకు కాంపౌండ్ వాల్ కు భూమి పూజ కార్యక్రమం జరుపబడునుఈ కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గ బలిజ కుటుంబ సభ్యులందరూ హాజరై ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలనీ రాష్ట్ర కార్యదర్శి మరియు శ్రీకృష్ణదేవరాయబలిజ సేవా సంఘం అధ్యక్షులు గోపీనాథ్ తెలిపారు

## అక్రమ సంబంధం కారణంగా మగ వ్యక్తి ఆత్మహత్యసంఘటన



కుప్పం జూలై 29 మనంన్యూస్: కుప్పం మండలం సంబంధించి వేపురు మిట్ట పల్లి లో 25 వ తేదీ మధ్యాహ్నం సుమారు 3:15నుండి 4.00 గంటల మధ్య వేపురు మిట్టపల్లి గ్రామములో నివాసం ఉంటున్న కుపేంద్ర భార్యభార్గవి అదే గ్రామానికి చెందిన వ్యక్తి షేక్ మునీర్ తో అక్రమసంబందం పెట్టుకొన్నవిషయం తెలుసుకున్న భార్గవి భర్త అయిన కుపేంద్ర గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ చేసినప్పుడు పెద్దమషుల సమక్షంలో వారిద్దరిని మందలించినారు. అయినా కానీ వారు తమ ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాకుండా ఇద్దరు కలిసికుపేంద్రను నువ్వు బ్రతికి ఉండడం కంటే చస్తేనే బాగుంతుడని చెప్పి అవమానించడంవల్ల సదరు మహిళ ( భార్గవి) భర్త కుపేంద్ర జీవితం పైన విరక్తి చెంది, తీవ్ర మస్తాప్తంవలన 26 వ తేదీ తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఫిర్యాదు పైన కుప్పం అర్బన్ పోలీసు స్టేషన్ లో కేసునమోదు చేసి 29 వతేది అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడమైనది.

## పేదరికం లేని సమాజం చేయడమే పి-4 సర్వే లక్ష్యం: జాకీర్జి



కుప్పం జూలై 29 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ లో పి-4 సర్వే యొక్క లక్ష్యము గురించి వివరిస్తూ వార్డు సచివాలయం మూడులో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జాకీర్ మాట్లాడుతూ.. పేదరికం లేని సమాజమును తయారు చేయడమే పి-4 సర్వే యొక్క లక్ష్యము అని తెలిపారు. పేదవారిని ఆర్థిక సామాజిక రంగాల్లో తీసుకొచ్చే విధంగా సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. పేదలను ధనికులను భాగస్వామ్యం చేసేందుకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జాను భాష, వీఆర్వో రాయుడు, అడ్మిన్ సెక్రటరీ కవిత తదితరులు పాల్గొన్నారు.